# యోనా

1 యెహోవా వాక్కు అమిత్తయి కుమారుడైన యోనా
2 కు ప్రత్యక్షమై యీలాగు సెలవిచ్చెను.। – నీనెవెపట్టణ
స్థుల దోషము నా దృష్టికి ఘోరమాయెను గనుక నీవు
లేచి నీనెవె మహా పట్టణమునకు పోయి దానికి దుర్గతి
3 కలుగునని ప్రకటింపుము.। అయితే యెహోవా సన్ని
ధిలోనుండి తర్షీషు పట్టణమునకు పారిపోవలెనని
యోనా యొప్పేకు పోయి తర్షీషునకుపోవు ఒక ఓడను
చూచి, ప్రయాణమునకు కేవు ఇచ్చి, యెహోవా
సన్నిధిలో నిలువక ఓడవారితోకూడి తర్షీషునకు పోవు
4 టకు ఓడ ఎక్కెను.। అయితే యెహోవా సముద్రము
మీద పెద్ద గాలి పుట్టింపగా సముద్రమందు గొప్ప
5 తుపాను రేగి ఓడ బద్దలైపోవుగతి వచ్చెను.। కాబట్టి
నావికులు భయపడి, ప్రతివాడును తన తన దేవతను
ప్రార్థించి, ఓడచులకన చేయుటకై అందులోని సరకులను
సముద్రములో పారవేసిరి. అప్పటికి యోనా, ఓడ
దిగువభాగమునకు పోయి పండుకొని గాఢ నిద్రపోయి
6 యుండెను। అప్పుడు ఓడనాయకుడు అతని యొద్దకు
వచ్చి, –ఓయీ నిద్రబోతా, నీకేమివచ్చినది? లేచి నీ
దేవుని ప్రార్థించుము, మనము చావకుండ ఆ దేవుడు
7 మనయందు కనికరించునేమో అనెను.। అంతలో ఓడ
వారు – ఎవనినిబట్టి ఇంత కీడు మనకు సంభవించినది
తెలియుటకై మనము చీట్లు వేతము రండని యొకరితో
ఒకరు చెప్పుకొని, చీట్లు వేయగా చీటి యోనామీదికి
8 వచ్చెను.। కాబట్టి వారు అతని చూచి – యెవరినిబట్టి
ఈ కీడు మాకు సంభవించెనో, నీ వ్యాపారమేమిటో,
నీ వెక్కడనుండి వచ్చితివో, నీ దేశమేదో, నీ జనమేదో,
యీ సంగతి యంతయు మాకు తెలియజేయుమనగా।
9 అతడు వారితో ఇట్లనెను–నేను హెబ్రీయుడను; సముద్ర
మునకును భూమికిని సృష్టికర్తయై ఆకాశమందుండు
దేవుడైయున్న యెహోవాయందు నేను భయభక్తులు
10 గల వాడనైయున్నాను.। తాను యెహోవా సన్నిధిలో
నుండి పారిపోవుచున్నట్టు అతడు ఆ మనుష్యులకు
తెలియజేసి యుండెను గనుక వారా సంగతి తెలిసికొని
మరింత భయపడి–నీవు చేసిన పని ఏమని అతని
11 నడిగిరి.। అప్పుడు వారు–సముద్రము పొంగుచున్నది,
తుపాను అధికమౌచున్నది, సముద్రము మామీదికి
రాకుండ నిమ్మళించునట్లు మేము నీ కేమి చేయవలె
12 నని అతని నడుగగా యోనా। –నన్నుబట్టియే యీ
గొప్పతుపాను మీమీదికివచ్చెనని నాకు తెలిసియు
న్నది; నన్ను ఎత్తి సముద్రములో పడవేయుడి, అప్పుడు
సముద్రము మీమీదికి రాకుండ నిమ్మళించునని అతడు
వారితో చెప్పెనను। వారు ఓడను దరికి తెచ్చుటకు 13
తెడ్లను బహు బలముగా వేసిరిగాని గాలి తమకు ఎదురై
తుపాను బలముచేత సముద్రము పొంగియుండుట
వలన వారి ప్రయత్నము వ్యర్థమాయెను.। కాబట్టి 14
వారు–యెహోవా, నీ చిత్తప్రకారముగా నీవే దీని
చేసితివి; ఈ మనుష్యునిబట్టి మమ్మును లయము
చేయకుందువు గాక; నిర్దోషిని చంపితిరన్న నేరము
మామీద మోపకుందువు గాక అని యెహోవాకు మనవి
చేసికొని। యోనాను ఎత్తి సముద్రములో పడవేసిరి; 15
పడవేయగానే సముద్రము పొంగకుండ ఆగెను.। ఇది 16
చూడగా ఆ మనుష్యులు యెహోవాకు మిగుల
భయపడి, ఆయనకు బలి అర్పించి మ్రొక్కుబళ్లు
చేసిరి.। గొప్ప మత్స్యము ఒకటి యోనాను మ్రింగవ 17
లెనని యెహోవా నియమించి యుండగా యోనా
మూడు దినములు ఆ మత్స్యము యొక్క కడుపులో
నుండెను.

ఆ మత్స్యము కడుపులోనుండి యోనా యెహో 2
వాను ఈలాగున ప్రార్థించెను:। –నేను ఉపద్రవములో 2
ఉండి యెహోవాకు మనవిచేయగా ఆయన నాకు ప్రత్యు
త్తరమిచ్చెను; పాతాళగర్భములోనుండి నేను కేకలు
వేయగా నీవు నా ప్రార్థన నంగీకరించియున్నావు.। నీవు 3
నన్ను అగాధమైన సముద్రగర్భములో పడవేసి
యున్నావు, ప్రవాహములు నన్ను చుట్టుకొనియున్నవి,
నీ తరంగములును నీ కరుళ్లును నన్ను కప్పియున్నవి.।
నీ సన్నిధిలోనుండి నేను వెలివేయబడినను, నీ పరి 4
శుద్ధాలయముతట్టు మరల చూచెదననుకొంటిని.।
ప్రాణాంతము వచ్చునంతగా జలములు నన్ను చుట్టు 5
కొనియున్నవి, సముద్రాగాధము నన్ను ఆవరించి
యున్నది. సముద్రపునాచు నా తలకుచుట్టుకొని
యున్నది.। నేను మరెన్నటికిని ఎక్కిరాకుండ భూమి 6
గడియలు వేయబడియున్నవి; పర్వతముల పునాదుల
లోనికి నేను దిగియున్నాను, నా దేవా, యెహోవా,
నీవు నా ప్రాణము కూపములోనుండి పైకి రప్పించి
యున్నావు.। కూపములోనుండి నా ప్రాణము నాలో 7
మూర్ఛిల్లగా నేను యెహోవాను జ్ఞాపకము చేసికొంటిని;
నీ పరిశుద్ధాలయములోనికి నీయొద్దకు నా మనవి
వచ్చెను.। అసత్యమైన వ్యర్థదేవతలయందు లక్ష్య 8
ముంచువారు తమ కృపాధారమును విసర్జింతురు.।
కృతజ్ఞతాస్తుతులు చెల్లించి నేను నీకు బలుల నర్పిం 9

తును, నేను మ్రొక్కుకొనిన మ్రొక్కుబళ్లను చెల్లింపక
మానను. యెహోవాయొద్దనే రక్షణ దొరకును అని
10 ప్రార్థించెను.। అంతలో యెహోవా మత్స్యమునకు ఆజ్ఞ
ఇయ్యగా అది యోనాను నేలమీద కక్కివేసెను.

**3** అంతట యెహోవా వాక్కు రెండవ మారు యోనాకు
2 ప్రత్యక్షమై సెలవిచ్చినదేమనగా। —నీవు లేచి నీనెవె
మహాపురమునకు పోయి నేను నీకు తెలియజేయు
3 సమాచారము దానికి ప్రకటన చేయుము.। కాబట్టి
యోనా లేచి యెహోవా సెలవిచ్చిన ఆజ్ఞప్రకారము
నీనెవె పట్టణమునకు పోయెను. నీనెవె పట్టణము దేవుని
దృష్టికి గొప్పదై మూడు దినముల ప్రయాణమంత
4 పరిమాణముగల పట్టణము.। యోనా ఆ పట్టణములో
ఒక దిన ప్రయాణమంతదూరము సంచరించుచు—
ఇక నలువది దినములకు నీనెవె పట్టణము నాశనమగు
5 నని ప్రకటనచేయగా। నీనెవె పట్టణపువారు దేవుని
యందు విశ్వాసముంచి ఉపవాస దినము చాటించి,
ఘనులేమి అల్పులేమి అందరును గోనెపట్ట కట్టుకొనిరి.।
6 ఆ సంగతి నీనెవె రాజునకు వినబడినప్పుడు అతడును
తన సింహాసనము మీదనుండి దిగి, తన రాజవస్త్ర
ములు తీసివేసి గోనెపట్ట కట్టుకొని బూడిదెలో కూర్చుం
7 డెను.। మరియు రాజైన తానును ఆయన మంత్రులును
8 ఆజ్ఞ ఇయ్యగా। — ఒకవేళ దేవుడు మనస్సు త్రిప్పుకొని
పశ్చాత్తప్తుడై మనము లయముకాకుండ తన కోపాగ్ని
చల్లార్చుకొనును గనుక మనుష్యులు ఏదియు పుచ్చు
కొన కూడదు, పశువులు గాని యెద్దులుగాని గొఱ్ఱెలు
గాని మేత మేయకూడదు, నీళ్లు త్రాగకూడదు,।
9 మనుష్యులందరు తమ దుర్మార్గములను విడిచి తాము
చేయు బలాత్కారమును మానివేయవలెను, మను
ష్యులేమి పశువులేమి సమస్తమును గోనెపట్ట కట్టుకొన
వలెను, జనులు మనఃపూర్వకముగా దేవుని వేడుకొన
వలెను అని దూతలు నీనెవె పట్టణములో చాటించి
10 ప్రకటన చేసిరి.। ఈ నీనెవెవారు తమ చెడు నడతలను
మానుకొనగా వారు చేయుచున్న క్రియలను దేవుడు
చూచి పశ్చాత్తప్తుడై వారికి చేయుదునని తాను మాట
యిచ్చిన కీడుచేయక మానెను.

యోనా దీనిచూచి బహు చింతాక్రాంతుడై కోప **4**
గించుకొని। —యెహోవా, నేను నా దేశమందుండగా 2
ఇట్లు జరుగునని నేననుకొంటిని గదా? అందు వలననే
నీవు కటాక్షమును జాలియును బహు శాంతమును
అత్యంత కృపయుగల దేవుడవై యుండి, పశ్చాత్తాపపడి
కీడుచేయక మానుదువని నేను తెలిసికొని దానికి
ముందుగానే తర్షీషునకు పారిపోతిని.। నేనిక బ్రదు 3
కుటకంటె చచ్చుట మేలు; యెహోవా, నన్నిక బ్రదుక
నియ్యక చంపుమని యెహోవాకు మనవి చేసెను.।
అందుకు యెహోవా—నీవు కోపించుట న్యాయమా? 4
అని యడిగెను.। అప్పుడు యోనా ఆ పట్టణములో 5
నుండి పోయి దాని తూర్పుతట్టున బసచేసి అచ్చట
పందిలి యొకటి వేసికొని—పట్టణమునకు ఏమి సంభ
వించునో చూచెదనని ఆ నీడను కూర్చుని యుండగా।
దేవుడైన యెహోవా సొరచెట్టొకటి ఏర్పరచి అతనికి 6
కలిగిన శ్రమ పోగొట్టుటకై అది పెరిగి యోనా తలకు
పైగా నీడ యిచ్చునట్లు చేసెను; ఆ సొర చెట్టును
చూచి యోనా బహు సంతోషించెను.। మరుసటి ఉదయ 7
మందు దేవుడు ఒక పురుగును ఏర్పరచగా అది ఆ
చెట్టును తొలిచినందున చెట్టు వాడిపోయెను.। మరియు 8
ఎండ కాయగా దేవుడు వేడిమిగల తూర్పుగాలిని
రప్పించెను. యోనా తలకు ఎండ దెబ్బ తగలగా
అతడు సొమ్మ సిల్లి—బ్రదుకుటకంటె చచ్చుట నాకు
మేలను కొనెను.। అప్పుడు దేవుడు—ఈ సొరచెట్టును 9
గురించి నీవు కోపించుట న్యాయమా? అని యోనాను
అడుగగా యోనా—ప్రాణము పోవునంతగా కోపించుట
న్యాయమే అనెను.। అందుకు యెహోవా—నీవు కష్ట 10
పడకుండను పెంచకుండను ఒక రాత్రిలోనే పుట్టి పెరిగి
ఒక రాత్రిలోగానే వాడి పోయిన యీ సొరచెట్టు విషయ
ములో నీవు విచారపడుచున్నావే;। అయితే నూట ఇరు 11
వదివేలకంటె ఎక్కువై, కుడియెడమలు ఎరుగని జన
మును బహు పశువులును గల నీనెవె మహాపురము
విషయములో నేను విచారపడవద్దా? అని యోనాతో
సెలవిచ్చెను.